లు

ాతనిచ్చేందుకు
లని ప్రభుత్వం
ప్రత్రుల నుంచి
్నాయి. వాటిపై
ధి విధానాలను
్లు సమాచారం.
ంది. ఇందులో
ాటు వైద్య చికి
దించినట్లు తెలి
భుత్వ గుర్తింపు
ున వారి విష
 పొందాల్సి
రఖాస్తుపై
ోర్టులు
ం

# ట్రాఫిక్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణ

- హైదరాబాద్ నుంచి దశల వారీగా విస్తరణ.. 14 వేల కోట్లతో రోడ్ల అభివృద్ధి
- మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**హైదరాబాద్, జనవరి 5 (టీ మీడియా):** ట్రాఫిక్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకువెళ్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టంచేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని నాలుగున్నరేండ్లలో పూర్తిచేస్తామని చెప్పారు. ఇందుకోసం ముందుగా హైదరాబాద్ నగరాన్ని ఎంపిక చేసి.. ఇప్పటికే నగరంలోని 45 జంక్షన్లను గుర్తించామన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని నాస్‌డాక్‌లో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాల్లోని పట్టణాల్లో ఉన్న రద్దీ జంక్షన్లను దశలవారీగా ట్రాఫిక్



రోడ్లు, భవనాల శాఖ అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి తుమ్మల

ఫ్రీగా మారుస్తామని చెప్పారు. వరంగల్‌లోని కాజీపేట జంక్షన్‌కు సంబంధించిన మాస్టర్‌ప్లాన్ సిద్ధమైందని తెలిపారు. రాష్ట్రంలోని రోడ్లన్నింటినీ రూ. 14 వేల కోట్లతో అభివృద్ధి పరుచనున్నట్లు చెప్పారు. ఇందులోభాగంగా నేషనల్ హైవేలతోపాటు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుంచి రాజధానికి అనుసంధానమయ్యేవిధంగా రెండులేన్ల నుంచి నాలుగు లేన్ల రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం 2,700 కిలోమీటర్ల జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాది కనీసం వెయ్యి కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. విభజన చట్టాన్ని అనుసరించి జాతీయ రహదారుల కోసం అవసరమైన నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, దీనిపై ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు కేంద్రానికి లేఖ  రాశారని తెలిపారు. రాష్ట్ర రోడ్ నెట్‌వర్క్‌ను గుజరాత్ కన్నా మెరుగ్గా తీర్చిదిద్ది దేశంలో నెంబర్‌వన్‌గా తయారుచేస్తామని చెప్పారు. ఆర్ అండ్ బీలో అసిస్టెంట్ ఇంజనీర్ల నియామకాలు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. పనుల్లో పారదర్శకత కోసం ఆర్ అండ్ బీ పనుల వివరాలను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని చెప్పారు. ప్రజాసంక్షేమంలో దేశంలోనే రాష్ట్రం మొదటి స్థానంలోఉందని మంత్రి తుమ్మల స్పష్టంచేశారు. అధికారుల పంపకం జరుగకపోయినా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. జీవితాన్ని ధారపోసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కొంతమంది పిచ్చోళ్ళు విమర్శలు చేస్తున్నారని టీడీపీ నేతలను విమర్శించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీశాఖ కార్యదర్శి సునీల్‌శర్మ, చీఫ్ ఇంజినీర్ భిక్షపతి, నేషనల్ హైవేస్ చీఫ్ ఇంజినీర్ గణపతిరెడ్డి  పాల్గొన్నారు.